జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 21 | మే | 2025 ◆ పేజీలు : 5

## ఎంపీ వద్దిరాజుతో విద్యార్థినుల ముఖాముఖి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపీఏస్సీ)పోటీ పరీక్షలకు సంసిద్ధులవుతున్న విద్యార్థినులకు తన ఆశీస్సులు అందజేశారు.పాండిచ్చేరి, కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు చెందిన

మిగతా 2 లో...




- ప్రణాళికాబద్ధంగా విత్తనాల స్టాక్ అందుబాటులో పెట్టుకోవాలి
- రైతులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు
- విత్తనాల విక్రయం, ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైలర్లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

# నిబంధనలను పాటిస్తూ... విత్తనాలను విక్రయించాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక జిల్లాలోని రైతులకు నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విత్తనాల విక్రయం, ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైలర్లతో నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో విత్తనాల డీలర్లు నిబంధనలు పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్ముతున్నారని, 99 శాతం వరకు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, ఒక్క శాతం కూడా పొరపాట్లు జరగకుండా రాబోయే సీజన్ లో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లాలో రాబోయే వానాకాలం సాగుకు అవసరం అయ్యే విత్తనాలు ఏ ప్రాంతంలో ఎంత డిమాండ్ ఉంటుందో అంచనా వేసి దానికి అనుగుణంగా అక్కడ ఆ విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో రైతులంతా ఒకేసారి నాట్లు వేయకుండా, ప్రణాళిక ప్రకారం నాట్లు జరిగేలా చూడాలని, ప్రతి మండలం పరిధిలో ఎప్పుడు నాట్ల ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్ తయారు చేసుకోవాలని, వరియేతర

మిగతా 2 లో...

## ఉపాధ్యాయుల శిక్షణకు హాజరు తప్పనిసరి

- శిక్షణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు జిల్లాలో 2,500 మంది
- ఉపాధ్యాయలకు శిక్షణ జిల్లా విద్యాశాఖాధికారి సామినేని సత్యనారాయణ

**నేలకొండపల్లి, మే 20 ప్రజాజ్యోతి :** ఉపాధ్యాయుల కు నిర్వహిస్తున్న శిక్షణ కు ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా విద్యాశాఖాధికారి సామినేని సత్యనారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఐదు రోజుల పాటు నిర్వహించే ఉపాధ్యాయుల శిక్షణకు ఖచ్చితంగా హాజరు కావాల్సిందేనని అన్నారు. శిక్షణ పట్ల నిర్లక్ష్యం చేస్తే

మిగతా 2 లో...



## పాలియేటివ్ కేర్ సెంటర్ ను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి కళావతి బాయ్


**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** సోమవారం ఉదయం పది గంటలకు జిల్లా ప్రధాన ఆసుపత్రి లోని వయోవృద్ధుల కేర్ సెంటర్ ( పాలియేటివ్ కేర్ సెంటర్ ), క్యాన్సర్ బాధిత మహిళ పేషంట్ల వార్డులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వయోవృద్ధుల కేంద్రంలో వున్న రోగులను పరామర్శించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పాలియేటివ్ కేర్ లో వున్న రోగులకు సేవలు చేయడమంటే ఆ దైవానికే సేవలు చేసినట్లుగా భావించాలని, ఈ స్థితిలో వున్నా ఇలాంటి పేషంట్లు ఇంటి దగ్గర ఉండడం వల్ల రోగులతో పాటు



కుటుంబం సభ్యులకు కూడా మానసికంగా చాలా ఒత్తిడి ఉంటుంది అని, ప్రభుత్వం ప్రత్యేకంగా చివరి అవసాన దశలో వున్న పేషంట్ల కోసం పాలియేటివ్ కేర్ సెంటర్లను

మిగతా 2 లో...

## ఉపాధ్యాయుల శిక్షణకు హాజరు తప్పని సరి



(మొదటి పేజీ తరువాయి...)

సహించేది లేదని హెచ్చరించారు. షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని..వివరణ సంతృప్తికరంగా లేకుంటే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా 2,500 మంది " ఉపాధ్యాయులకు ఐదు రోజుల పాటు వివిధ అంశాల పై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించేందుకు శిక్షణ లో పలు అంశాలను వివరిం చనున్నట్లు పేర్కొన్నారు. పిల్లలలో సబ్జెక్ట్ లో మెళుకువలు అర్థమయ్యే రీతిలో బోధించాలని సూచించారు. చదువు కంటే ముందు వినయం... విదేయుత, క్రమ శిక్షణ ను విద్యార్థులకు నేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల పై విశ్వాసం పెంచేలా ఉపాధ్యాయులు కార్యచరణ ను రూపొందించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు సమిష్టిగా టీమ్ వర్క్ చేసుకుని విజన్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. బడి బాట లో విద్యార్థులను చేర్పించేందుకు ముందుగా తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేసేందుకు శిక్షణ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, రిసోర్స్ పర్సన్' ఇటిక్యాల సురేష్. వివిధ ఉపాధ్యాయుల సంఘాల ప్రతినిధులు టి.వెంగళరావు, టి.గురవయ్య, కె.గోవిందరావు, మేరే వీరబాబు, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## పాలియేటివ్ కేర్ సెంటర్ ను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి కళావతి బాయ్



(మొదటి పేజీ తరువాయి...)

మానవతా దృక్పధంతో ఏర్పాటు చేసి, డాక్టర్, నర్సింగ్ ఆఫసర్లతో సేవలు అందిస్తున్నదని ఈ దశలో పేషంట్లు డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు అందిస్తున్న సేవలు పొందుతూ శారీరక, మానసిక ఉపశమనం పొందుతూ వైద్యులకు సహకరించి జీవిత కాలాన్ని పెంచుకుని ఆనందంగా గడపాలని, కుటుంబ సభ్యులు కూడా పేషంట్ కు ఎప్పటికీ అందుబాటులో వుండి డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లతో పేషంట్ల వివరాలు, ఆరోగ్య పరిస్థితి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుసుకొని పేషంట్ కు పూర్తి మానసిక ధైర్యాన్ని అందించి వారు త్వరగా కోలుకునేలా చూడడానికి అవకాశం ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి తెలిపారు. డాక్టర్, నర్సింగ్ స్టాఫ్ హాజరు పట్టిక, ఇన్ పేషంట్ల రిజిస్టర్, అందిస్తున్న సేవల వివరాలు, రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి సమీక్షించారు. డాక్టర్ ప్రేమలత, గైనకాలంజస్ట లతో పేషంట్ల కేర్ గురించి చర్చించారు. ప్రధాన ఆసుపత్రిలో వున్న తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ లో రోగులకు చేస్తున్న వివిధ రకాల పరీక్షల గురించి పర్యవేక్షణ చేశారు. క్యాన్సర్, షుగర్, బి.పి. పేషంట్లు క్రమం తప్పకుండా డాక్టర్లు ఇస్తున్న మందులు వాడుతూ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకుంటూ వుండాలని పేషంట్లతో వచ్చిన 35 సంవత్సరాలు దాటిన కేర్ టేకర్లు కూడా అసంక్రమిత వ్యాధులు రాకుండా ముందస్తుగా పరీక్షలు చేయించుకుంటే క్యాన్సర్, బి.పి, షుగర్ లాంటి వ్యాధులను నివారించగలుగుతామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు.

# నిబంధనలను పాటిస్తూ...

# విత్తనాలను విక్రయించాలి

(మొదటి పేజీ తరువాయి...)

పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు విత్తనాలు అమ్మే సమయంలో నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. విత్తనాల బ్యాగ్ పై లేబుల్, నిల్వ చివరి గడువు తేదీ మొదలగు వివరాలకు స్పష్టంగా తెలియజేసి అమ్మాలని అన్నారు. విత్తనాల అమ్మకం రికార్డ్ వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేసిన సమయంలో రికార్డులు అప్ డేట్ కాకపోతే చర్యలు తీసుకుంటామని అన్నారు. విత్తనాల అమ్మకం సమయంలో రైతులకు తప్పనిసరిగా తేది, విత్తనం వివరాలతో సహా రశీదు అందించాలని కలెక్టర్ తెలిపారు. విత్తనాలను లైసెన్స్ ఉన్న డీలర్లు, రిటైలర్లు మాత్రమే విక్రయించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలో ఎవరైనా అనధికారంగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. క్రాప్ బుకింగ్ సమయంలో ప్రతి రైతు దగ్గర విత్తనాలు ఎక్కడి నుంచి వచ్చాయో వివరాలు సేకరించాలని కలెక్టర్ ఏఈఓ లకు సూచించారు. జిల్లాలో విత్తనాల షాపుల తనిఖీ షెడ్యూల్ రూపొందించాలని, ఒక చెక్ లిస్ట్ తయారు చేసుకుని, ప్రతి షాపును పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని కలెక్టర్ తెలిపారు. గత సీజన్ లో జిల్లాలో పత్తి, మిర్చి వంటి పంటలు 300 నుంచి 400 ఎకరాలలో దాదాపు 100 మంది రైతులు నకిలీ విత్తనాల బాధితులయ్యారని, భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతుల పక్షంగానే ప్రభుత్వం జిల్లా యంత్రాంగం పని చేస్తుందని, రైతులకు నష్టం చేకూర్చాలని ఎవరైనా వ్యాపారి భావిస్తే వారి పట్ల జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్న వివిధ చట్టాలను వినియోగించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే సంబంధిత డీలర్ల నుంచి రైతులకు శాస్త్రీయంగా నష్టపరిహారం అంచనా వేసి చెల్లించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. నకిలీ



విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు డీలర్లకు తెలిస్తే వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటించే విత్తన డీలర్ల పట్ల అనవసరపు చర్యలు అధికారుల వైపు నుంచి కూడా ఉండవని, అనవసరంగా ఇబ్బందులకు గురి చేసే ప్రక్రియ చేయవద్దని కలెక్టర్ తెలిపారు. మార్కెట్ లో డిమాండ్ లేని విత్తనాల రకాలు సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ విస్తరణ అధికారి మిర్చి, వరి, మక్క వివిధ రకాల పంటలలో ఉపయోగించకూడని విత్తనాల రకాలపై తన క్లస్టర్ పరిధిలో ప్రకటన జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వాసవిరాణి, వెంకటేశ్వర రావు, విజయచంద్ర, సరిత, మండల వ్యవసాయ అధికారులు, ఫర్టిలైజర్ రిటైలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సంగు శ్వేత



**రఘునాధపాలెం, ప్రజాజ్యోతి :** రఘునాథపాలెం మండల తహసీల్దారుగా ఎస్. శ్వేత బాధ్యతలను చేపట్టారు. తహసీల్దార్ల బదిలీల సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలో పని చేస్తున్న ఆమెను ఈ స్థానానికి కేటాయిం చారు. అలాగే ఇప్పటి వరకు ఈ స్థానంలో పని చేస్తున్న లూథర్ విల్సన్ను తిరుమలాయపాలెం మండలానికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దారు శ్వేతకు కార్యాలయ సిబ్బంది నూతన తహసిల్దార్కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## ఎంపీ వద్దిరాజుతో విద్యార్థినుల ముఖాముఖి



(మొదటి పేజీ తరువాయి...)

పలువురు విద్యార్థినులు సెంటర్ ఫర్ హ్యూమన్ సెక్యూరిటీ స్టడీస్ (సీహెచ్ఎస్ఎస్) వ్యవస్థాపక సంచాల కులు డాక్టర్ కన్నెగంటి రమేష్ ఆధ్వర్యాన మర్యాద పూర్వకంగా కలిశారు. అమెరికా, ఇజ్రాయిల్ దేశాలలో ఉన్నత విద్యనభ్యసించిన రమేష్ 2013లో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఏంసీహెచ్ఆర్డీ)ఆవరణలో సీహెచ్ఎస్ఎస్ ను నెలకొల్పి దేశ అంతర్గత భద్రత, విదేశీ వ్యవహారాలపై ఆసక్తి కనబర్చే యువతకు రీసెర్చ్ ఇంటర్న్ షిప్ నిర్వహిస్తున్నారు. ఈ సంస్థలో ఇంటర్న్ షిప్ చేస్తున్న పాండిచ్చేరి యూనివర్సిటీకి చెందిన యు.ప్రత్యూష, ఏస్.కృష్ణాగాయత్రి, ఏస్.కృష్ణానంద, పీ.ఏం.గాయత్రి, డీ.సౌమ్యలు రమేష్ ఆధ్వర్యాన మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రవిచంద్రను కలిసి మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వారితో కొద్దిసేపు ఇష్టాగోష్టిగా జరిపారు. తాము సివిల్ సర్వీసెస్ పోటీ పరీక్షలకు సంసిద్ధమవుతున్నామని, మారుమూల గ్రామీణ ప్రాంతాలు, పేద వర్గాల ప్రజలకు సత్వర, మెరుగైన, నాణ్యమైన సేవలందించాలనేది సదాశయమని చెప్పారు. సంస్థ డైరెక్టర్ రమేష్ మాట్లాడుతూ, ఇంటర్న్ షిప్ సందర్భంగా దేశ అంతర్గత భద్రత, విదేశీ, అంతర్జాతీయ వ్యవహారాలు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తదితర అంశాలపై నిపుణులు, రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులతో అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు విద్యార్థినులకు హృదయపూర్వక ఆశీస్సులు అందజేశారు, రమేష్ ను శాలువాతో సత్కరించి సంస్థ వికాసానికి తన ప్రోత్సాహం, సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీనిచ్చారు.

# సింగరేణిలో నూతన బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

- **ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్**



**సత్తుపల్లి, మే20 (ప్రజాజ్యోతి):** స్థానిక పట్టణం లో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు సింగరేణి జే.వి.ఆర్ ఓసీలో ఏర్పాటు చేసిన సమావేశంలో సింగరేణి ఉద్యోగుల నూతనంగా బదిలీ విధానాలపై వచ్చిన సర్కులర్ ను వెంటనే రద్దు చేయాలని సత్తుపల్లి ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ మంగళవారం డిమాండ్ చేశారు.సింగరేణి కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా,కార్మికులను మానసిక వేదనకు గురి చేస్తున్న నూతన బదిలీ విధానాన్ని యాజమాన్యం వెంటనే రద్దు చేయాలని ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్,రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంకు సర్కులర్ ను వెంటనే రద్దు చేయాలని వినపత్రం సమర్పించారు.సింగరేణి యాజమాన్యం ఇటీవల విడుదల చేసిన బదిలీ నిబంధనల ఉత్తర్వులు పూర్తిగా కార్మికుల అభ్యున్నతికి వ్యతిరేకంగా ఉందని ఇలాంటి ఉత్తర్వులపై ఉద్యోగులు తీవ్ర అభ్యంతర వ్యక్తం చేస్తున్నారన్నారు.సింగరేణిలో ఉద్యోగి బదిలీ కోసం కనీసం 3 సంవత్సరాల సేవా అవసరమన్న నిబంధన , ఉద్యోగ జీవితంలో కేవలం రెండుసార్లు మాత్రమే రిక్వెస్ట్ట్రాన్స్ఫర్ కు అవకాశం ఇవ్వడం,మ్యూచువల్ ట్రాన్స్ఫర్ కు నిబంధనలు ఇతర అంశాలపై కార్మిక వర్గం ఆవేదన వ్యక్తం చేస్తున్నాము అని తెలియజేశారు. 136 సంవత్సరాల చరిత్రగా ఉన్నటు వంటి సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఉద్యోగుల బదిలీలపై ఇటీవల విడుదల చేసిన సర్కులర్ లో నిబంధనలు కఠినంగా ఉన్నాయన్నారు. ఈ విధానాలు ఉద్యోగుల్లో తీవ్రమైన మానసిక ఒత్తిడిని కలిగిస్తున్నాయన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం,సంస్థ అభ్యున్నతి కోసం,సంస్థను లాభాల బాట దిశలో నడిపించే కార్మిక వర్గం కోసం ఐఎన్టీయూసీ యూనియన్ ఎల్లప్పుడు కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు. సింగరేణి యాజమాన్యం వెంటనే ఉద్యోగుల బదిలీలపై ఇటీవల వచ్చినటువంటి సర్క్యులర్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి కేంద్ర కమిటీ నాయకులు రావి నాగేశ్వరరావు,బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ నాగ ప్రకాష్,బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సీతారామరాజు, రామారావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ ఓసి )బాలాజీ ( ఫిట్ సెక్రటరీ,కిష్టారం ఓసి ) నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ ,జె.వి.ఆర్ సి.హెచ్.పి )జే.వి.ఆర్ ఓసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్,అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి,సురేష్, ఐ.వి.రెడ్డి,నాయకులు మురళి,తిరుమల రావు, సందీప్,దాసరి శ్రీనివాస్, రషీద్,కిషన్ రావు, కొమరయ్య మురళ,బాలకృష్ణ ,మురళి , కిషన్ రావు,పొట్టి కిరణ్ , మున్వర్ ఖాన్,శ్రీధర్, రమేష్, చెరుకు రాజు, నరేందర్,గాలి వెంకటేశ్వర్లు, మోసిన్,చాంద్,కాజా, కొమురయ్య ,సదానందం, హరికుమార్ ,తిరుపతి ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## పోలీస్ డిపార్ట్మెంట్ కి అభినందనలు తెలిపిన ఖమ్మం సిటీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఎస్కే అబ్బాస్ బేగ్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** సోమవారం ఖమ్మంలో భారతీయ జనతా పార్టీ నిర్వహించిన తిరంగా ర్యాలీలో కొన్ని అవాంఛనీయమైన సంఘటనలు జరగటం వలన పోలీస్ డిపార్ట్మెంట్ రెండు వర్గాల వ్యక్తులను పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లడం జరిగింది. స్టేషన్లో రెండు వర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చి ప్రశాంతమైన వాతావరణం తెచ్చారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావతం కాకుండా ఉండేటట్టు ఉండాలని ఇరు వార్గాలకు చెప్పి పంపించడం జరిగింది . దీనికి గాను ఖమ్మం పోలీస్ డిపార్ట్మెంట్ కి అభినందనలు తెలిపారు.

## ముకుంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

- **ఫౌండర్ చెరుకూరి రాజి**





**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ఖమ్మం శ్రీనివాస్ నగర్ పెట్రోల్ బంక్ దగ్గర మంగళవారం ముకుందా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చెరుకూరి రాజి ఆధ్వర్యంలో నిరుపేదలకు చీరెల, పండ్లు,నిత్యవసర సరుకులు , పంపిణీ చేయడం జరిగింది. మానవత దృక్పథంతో పేదలకు, అభాగ్యురాలకు చేయూతనివ్వడం నేను ఏ జన్మలో చేసుకున్న పుణ్యమో .నాకు ఈ జన్మలో ఈ సేవ సేవ చేస్తున్నాను. ఇలా సేవ చేయడంలో నాకు ఎంతో ఆనందం సంతోషం కలుగుతూ ఉంటుంది. దేవుని ఆశీస్సులు ఉంటే ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని నేను కోరుకుంటున్నానని ఆమె అన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి ప్రముఖులు శ్రీశ్రీశ్రీపెద్దమ్మ దేవి అమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠకు ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా ఆహ్వానించారు.శ్రీశ్రీశ్రీపెద్దమ్మ దేవి, పెద్దిరాజు స్వామి వారి విగ్రహ మహోత్సవం వచ్చే నెల (జూన్) 4 నుంచి 6వతేదీ వరకు జరుగుతుందని కమిటీ అధ్యక్షుడు దుండి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సింగారపు భాస్కర్ రాజు, కమిటీ సభ్యులు పిట్టల కొమ్మాలు,వేమ రమేష్ తదితర ప్రముఖులు తెలిపారు.ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా కోరుతూ వారు మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ ఆఫీసులో ఎంపీ రవిచంద్రను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రేగా కాంతారావు,ఒంటేరు ప్రతాప్ రెడ్డి తదితర ప్రముఖులు ఉన్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుక



**పెనుబల్లి, మే 20, ప్రజాజ్యోతి:** పెనుబల్లి మండల కేంద్రంలోని రింగ్ సెంటర్ నందు మంగళవారం నందమూరి వారసుడు జూనియర్ ఎన్టీఆర్ 42వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో బీసీ కాలనీ మసీదు నుండి వివిఎం బంజర్ రింగ్ సెంటర్ నలుమూలలా ర్యాలీ నిర్వహించారు. అనంతరం రింగ్ సెంటర్లో అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేసి పులిహోర, స్వీట్లు, పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



**నేలకొండపల్లి, మే 20 ప్రజా జ్యోతి:** ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించిన ఆర్థిక సహాయం ను అందించారు. మండలం లోని వివిధ గ్రామాలలో మొత్తం 10 మంది ఇటీవల మృతి చెందారు. ఒక్కోక్క కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడారు...మంత్రి శ్రీనివాసరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారని తెలిపారు. ఆ కుటుంబాలకు అండగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, రాయపూడి నవీన్, హనుమంతరావు, నల్లాని మల్లిఖార్జునరావు, యం. వెంకన్న, కడియాల నరేష్, ఖాజామియా, ముత్తయ్య, మారగాని అంజయ్య, యడవల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా రంగంలో సత్తుపల్లిని అగ్రగామిగా నిలబెడదాం ఎంఈఓ రాజేశ్వరరావు



**సత్తుపల్లి మే20(ప్రజా జ్యోతి ):** మండలంలో అన్ని పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్జీటీలు మరియు ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం లతో ఏర్పాటు చేయబడ్డ ఐదు రోజుల వృత్యంతర శిక్షణా కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి నక్కా రాజేశ్వర రావు మంగళవారం ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చే విద్యా సంవత్సరంలో చేపట్టాల్సిన కార్యక్రమాలు ఎఫ్ ఎల్ ఎన్ అమలు జరుపు తీరును గురించి ఏర్పాటు చేయబడ్డ ఈ శిక్షణా కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో సత్తుపల్లి మండలం విద్యా వ్యవస్థలో అగ్రగామిగా ఉన్నదని, వచ్చే విద్యా సంవత్సరంలో మరింత ఉన్నతంగా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేద్దామని, ఈ సంవత్సరం 10వ తరగతి లో ప్రభుత్వ పాఠశాలలు మంచి ఫలితాలు సాధించాయని, తెలియజేశారు.అంతేకాక ఈ ఈ ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో అమలు చేసి ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యార్థులకు మెరుగైన విద్య అందించే ప్రయత్నం సమిష్టిగా చేద్దామని తెలియజేశారు ఈ శిక్షణా కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ మధుసూదనా చారి, చెన్నకేశవరెడ్డి ,రవీందర్ రెడ్డి, బాలాజీ, శ్రీనివాసరెడ్డి, రవికుమార్, వేణుగోపాల్ రెడ్డి ,వెంకటేష్,లక్ష్మణరావులు మరియు మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న ఎస్జీటీలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ క్లియర్ చేద్దాం- ప్రమాదాలను అరికడదాం : ఎస్ ఐ హరిత

- దుకాణదారులకు అవగాహన కల్పించిన ఎస్సై



**కల్లూరు, మే 20 (ప్రజాజ్యోతి):** పట్టణంలోని రోడ్లకి ఇరువైపులా ఉన్న దుకాణదారులు ఫుట్ పాత్ ఆక్రమించడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ఎస్సై హరిత అన్నారు. దుకాణ దారులను పిలిపించి వారికి అవగాహన కల్పించి ప్రమాదాలు జరగకుండా ఉండటానికి విధి విధానాలు వారికి తెలి యజేశారు.మండలంలో ట్రాఫిక్ నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు కచ్చితంగా పాటించినట్లయితే ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చు తద్వారా వాహనాలకు,వ్యక్తులకు ఏ విధమైన హాని జరగకుండా ఉండి ఆస్తి,ప్రాణ నష్టం జరగకుండా ఉంటుందన్నారు.రోడ్డు ప్రమాదాలు జరిగి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడటం మనం చూస్తూనే ఉన్నాం. అందువలన దుకాణదారులే కాకుండా వాహనదారులు పాదచారులు కూడా సహకరించి ట్రాఫిక్ నియమాలు తప్పకుండా పాటించాలని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా దుకాణ యజమానులు స్పందించి ఇకపై మా షాపుల ముందు ద్విచక్ర వాహనాలు కార్లు నిలపకుండా ఉండే విధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా మా వంతు ప్రయత్నం చేసి సహకరిస్తామని హామీ ఇచ్చారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ)..



**తల్లాడ, మే 20 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన నీలం రాము, శ్రావణి దంపతుల కుమార్తె పూర్విక్ష మొదటి జన్మదిన వేడుకలు మంగళవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్య క్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు కె.వి హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డా చిన్న శ్రీనివాసరావు చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లిడి రామయ్య, గోవిందు సురేష్, గుమ్మా నరేష్, గుమ్మా వలరాజు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెం అభివృద్ధిలో దొడ్డా నారాయణ సేవలు అమోఘం

- తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు..



**తల్లాడ మే 20 (ప్రజా జ్యోతి న్యూస్):** నిత్యం గ్రామాభివృద్ధికి పాటుప డిన మ హ నీయుడు కామ్రేడ్ దొడ్డా నారాయణ అని, ఆయన ఇచ్చిన స్ఫూర్తితోనే తామంతా ఆయన బాటలోనే నడుస్తున్నామని తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం దొడ్డ నారాయణ వర్ధంతి సందర్భంగా గ్రామంలో ఆయన స్థూపానికి మాజీ ఎంపీపీ శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులు అర్పించి మాట్లాడారు. జన్మభూమి రుణం తీర్చుకున్నప్పుడే మానవ జన్మ సార్ధకతమవుతుందని తన తండ్రి చెప్పేవారని, ఆయన బాటలోనే నడుస్తూ గ్రామాభివృద్ధికి తనతో పాటు తన కటుంబ సభ్యులందరూ కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఆ మహనీయున్ని ఆశయాల సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,సుంకర రాజారావు, సుంకర రోశయ్య, పులి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసులను సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కారించాలి

- సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ఎస్సీ, ఎస్టీ కేసులను సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లు కమిటీ సభ్యులకు, పోలీస్ అధి కారులకు సూచించారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సమావేశం నిర్వహించారు.సమావేశంలో పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలుచే యాలన్నారు. బాధితులకు పరిహార పెంపుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టామన్నారు. పార్టీలకతీతంగా అర్హులకు పథకాల లబ్ది అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. ఎస్సి, ఎస్టీ కేసులపై వెంట వెంటనే విచారణ జరిపి, తగుచర్యలు చేపట్టాలన్నారు.సమావేశంలో చర్చించిన విషయాల పై తగుచర్యల నివేదిక ఇవ్వాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశా లనుసారం జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సమావేశము నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పి, పరిష్కరించ వలసిన సమస్యలను తదుపరి సమావేశంలో లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సివిల్ రైట్స్ డే గురించి ప్రాథమికంగా సమావేశం జరిగే రెండు రోజుల ముందు అవగాహన కల్పించి ఎక్కువ సంఖ్యలో ప్రజలు సమావేశానికి వచ్చే విధంగా చూడాలన్నారు.రికార్డుల ప్రకారము ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 735 నమోదవగా, 29 కేసులు ఎఫ్ఐఆర్, 101 కేసులు ఛార్జ్ షీట్, 562 కేసులు జడ్జిమెంట్, మిగతా కేసులు విచారణ స్థాయిలో ఉన్నాయన్నారు.713 కేసులకు పరిహారం మంజూరు అయిందని అన్నారు. ఇందులో 247 ఎస్టీ బాధితులు, 532 ఎస్సి బాధితులు, మొత్తంగా 779 మంది బాధితులకు 11 కోట్ల 16 లక్షల 68 వేల రూపాయల పరిహారం మంజూరు అయినట్లు తెలిపారు.తదుపరి సమావేశం మూడు నెలలకు నిర్వహించి సభ్యులందరూ విధిగా హాజరు అయ్యే విధంగా చూడాలని అన్నారు.సభ్యులు మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సి యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్సి సబ్ ప్లాన్ నిధులు మళ్లింపు జరగకుండా చూడాలన్నారు. కార్పోరేట్ కళాశాల, పాఠశాలల్లో ప్రభుత్వం ద్వారా ఎస్సి, ఎస్టీ పిల్లలకు ఉచిత విద్యా పథకం పటిష్టంగా అమలు చేయాలని, కళాశాలలు, పాఠశాలలకు ఫీజు రిఅంబర్స్ మెంట్ సకాలంలో చెల్లించాలని అన్నారు. కులాంతర వివాహాలకు ప్రోత్సాహకాలను వెంటనే చెల్లించాలన్నారు.ఈ సమావేశంలో అదనపు డిసిపి నరేష్ కుమార్, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ఎన్. విజయలక్ష్మి , జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఆర్డీవోలు జి. నర్సింహారావు, ఎల్. రాజేందర్ గౌడ్, ఏ.సి.పి.లు ఎం. ఏ. రహమాన్, ఏ. రఘు, తిరుపతి రెడ్డి, కమిటీ సభ్యులు గుంతేటి వీరభద్రయ్య, జె. దాస్ మహరాజ్, తూరుగంటి అంజయ్య, కీసర రాంబాబు, అన్నం శ్రీనివాసరావు, మనికంటి వెంకట్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ సిహెచ్. స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ నెలలో మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ కి ఏర్పాట్లు

- జిల్లాలో 4.11 లక్షల కార్డులకు... 21 వేల మెట్రిక్ టన్నుల బియ్యం
- స్టాక్ దించేందుకు ప్రత్యామ్నయ ఏర్పాట్లులో అధికారులు బీజీ
- జిల్లా వ్యాప్తంగా మూలుగుతున్న 1,000 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం



**నేలకొండపల్లి, మే 20, ప్రజాజ్యోతి:** వర్షాకాలంలో వరదలు..ప్రకృతి విపత్తులను దృష్టిలో ఉంచుకుని...మూడు నెలలకు అందించే సన్న బియ్యం ను జూన్ లో అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది.ఈ మేరకు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు తగిన ఏర్పాట్లు చేప డుతున్నారు. ఇందుకు సంబంధించిన వివరాల పై అధికారులు క్షేత్ర స్థాయిలో ఆరా తీస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్ని రేషన్కార్డులు ఉన్నాయి. నెలకు ఎంత అవసరం ... మూడు నెలలకు ఎన్ని బియ్యం అవసరం....మే నెలలో పంపిణీ చేసిన తరువాత ఇంకా ఎంత స్టాకు ఉంటుంది అనే విషయాల పె వివరాలు సేకరిస్తున్నారు. స్టేజి 1, స్టేజి 2 గోధుమల్లో నిల్వాలపై ప్రత్యేక దృష్టి సారించారు. వీటి ఆధారంగానే జూన్ జూలై ఆగస్టు నెలలకు సంబంధించిన దేశం కోటాను ఊర్లోనే పంపిణీ చేశాల ప్రణాళిక తయారు చేస్తున్నారు. ములుగుతున్న దొడ్డిబియ్యం మొన్నటి వరకు పంపిణీ చేసిన ఒక్కసారిగా నిలిపివేయడంతో ఎక్కడ స్టాక్ అక్కడే విడిచిపోయింది. జిల్లాలోని వివిధ రేషన్ దుకాణాలలో 1000 మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం రేషన్ దుకాణాల్లో మండల ములుగుతున్నాయి. వీటి వారం ఎప్పుడు తప్పించుకోవాలని ఇటు డీలర్లు అటు సివిల్ సప్లై అధికారులు వేచి చూస్తున్నారు.కానీ వీటికి మోక్షం కలగడం లేదు... స్టాకు వలన వివిధ రకాల పురుగులు వస్తుండడంతో అనాఆరోగ్యం కు గురవు తున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా దొడ్డు రకం బియ్యం తరలించేందుకు జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. పెద్ద మొత్తంలో బియ్యమును నిలువ చేసేందుకు అధికారులు ప్రతినిమయం ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నైపద్యంలో డిమాండ్ బాగా పెరిగింది. మండల లెవెల్ స్టార్ట్ పాయింటు ఒక నెలకు సంబంధించిన బియ్యం నిల్వ సామర్థ్యం మాత్రమే ఉంది. మూడు నెలల బియ్యం స్టార్ట్ పెట్టేందుకు అవసరమైతే ప్రైవేట్ గొడవలు నిల్వ చేస్తున్నారు. ప్రైవేటు గొడవల్లో నిల్వ ఉంచుటమా... లేక వచ్చిన లారీలను దుకాణాలకు పంపించడం అనేది ఆలోచిస్తున్నారు. చాలావరకు రేషన్ దుకాణాలలో స్థలం తక్కువగా ఉంది. ఒక నెల బియ్యం మాత్రమే పట్టేలా గదులు ఉండటంతో డీలర్ల కూడా ఆందోళన చెందుతున్నారు.దీంతో దుకాణాల వద్ద మార్గాలను వెతుకుతున్నారు.మూలుగుతున్న దొడ్డిబియ్యం... మొన్నటి వరకు పంపిణీ చేసినట్టు దొడ్డు రకం బియ్యం...ను ఒక్కసారిగా వేయడంతో ఎక్కడ స్టాకు అక్కడే నిలిచిపోయింది. జిల్లాలోని వివి ధప్రాంతాలకు బియ్యం పంపిణీకి చర్యలు తీసుకుంటున్నాం...కె.చందన్ కుమార్,డీఎస్ఓ ఖమ్మం. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యంను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.జిల్లాకు సరిపడా సన్నబియ్యం సిద్ధంగా ఉంచాం.మండల లెవెల్ స్టార్ట్ పాయింట్స్, దుకాణాలలో ఎంత సరుకు ఉంది...మిగతా ఎంతో మేర సరఫరా చేయాలని అనే విషయాలపై జాబితాను తయారు చేస్తున్నాం.దొడ్డు బియ్యం ను తరలించేందుకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చేస్తాం. విషయమును వారి దృష్టికి తీసుకెళ్తాం.ఆదేశాలు రాగానే తరలించే పనులు

# నేడు పంచముఖి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట





- **వి ఎం బంజర్ లో హనుమాన్ జయంతి మహోత్సవానికి సర్వం సిద్ధం**

**పెనుబల్లి, మే 20, ప్రజాజ్యోతి న్యూస్:** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 22 వ తేది గురువారం వియం బంజర్ లోని అభయాంజనేయస్వామి ఆలయంలో స్వామివారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించెందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. 21 వ తేది బుధవారం అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ఉదయం 6 గంటలకు మండప పూజలు గర్తనాస్యం, బీజనాస్యం, ధాతునాస్యం, నిర్వహించి 8.52 గంటలకు శతభిష నక్షత్ర యుక్త మిధున లగ్న పుష్కరాంశం నందు యంత్ర శుభముహూర్తాన గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభోగమేతంగా నిర్వహించనున్నారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ప్రధాన




అర్చకులు శ్రీరంగం శ్రీనివాసాచారి, వేద పండితులు సమస్త యజ్ఞ, హోమ పూజా విధానం సిద్ధం చేశారు. హనుమాన్ జయంతి ఉత్సవాలకు అభయాంజనేయ స్వామి ఆలయాన్ని సింధూర తిలక వర్ణంలో ముస్తాబు చేశారు. గురువారం ఉదయం 6 గంటల నుండి సుప్రభాత సేవ మంగళ తోరణం, విశ్వక్సేన పూజ, వాసుదేవ పుణ్యాహవచనం, హనుమాన్ రక్ష కంకణం, 108 బిందెలతో జలాభిషేకం, హనుమాన్ చాలీసా సహస్రనామార్చణలు, మహా నివేదనలతో మంత్రపుష్ప పూజ తీర్థప్రసాద వితరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అంజనీ పుత్రుడు, శ్రీరామ బంటు, పవన పుత్రుడు, బజరంగబలి, కేసరి నందనుడు, శ్రీరామదూత, వీర హనుమాన్, అభయ ఆంజనేయ స్వామి కనులారా దర్శించి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని తిలకించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని పెనుబల్లి మండల భక్తజన కోటికి ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

## కూసుమంచిలో ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



**కూసుమంచి మే 20 ప్రజా జ్యోతి:** జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా కూసుమంచి మండల కేంద్రంలో ఎన్టీఆర్ అభిమానులు ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఎన్టీఆర్ అభిమానులు అందరూ కలిసి 30 కిలోల కేక్ ను కట్ చేశారు. అలాగే 50 కిలోల పులిహోర పంచడం జరిగింది. ఈ సందర్భంగా కూసుమంచి మండల అధ్యక్షుడు అయితగాని నవీన్ అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడపా శివ, మునగంటి సాయి, అరవపెల్లి ఉదయ్, నాగరాజు, శ్రీకాంత్, మలాకి, నరేష్, కె వి బి, భాస్కర్, తుళ్లూరు భాస్కరరావు, బానోత్ మధు, కొండ సతీష్, కూసుమంచి మండల జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు వందల సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అన్నారుగూడెంలో ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు..





**తల్లాడ, మే 20 (ప్రజా జ్యోతి న్యూస్):** సినీ నటుడు, యంగ్ టైగర్ నందమూరి తారక రామారావు (జూనియర్ ఎన్టీఆర్) జన్మదిన వేడుకలను మంగళవారం అన్నారు గూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు గుమ్మా హరి ఆధ్వర్యంలో వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం హరి మాట్లాడుతూ ఎన్నో సందేశాత్మక సినిమాలతో పాటు సేవా కార్యక్రమాల్లో సేవలందిస్తున్న ఎన్టీఆర్ సేవలన కొనియాడారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు చీకటి రవి, దుద్దుకూరి కోటి, ఉద్దగిరి అనిల్, బెజవాడ శివ, బెజవాడ సాయి, వెంకటి రత్నం, రాయల నరసింహారావు, దిరిశాల గోపాలరావు, రాయల వెంకటి పాలొన్నారు.